క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం


రోగులను పరీక్షిస్తున్న సీలేరు పీహెచ్‌సీ వైద్యాధికారి సౌమ్య

గూడెంకొత్తవీధి: సీజనల్ వ్యాధుల పట్ల గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని సీలేరు పీహెచ్‌సీ వైద్యాధికారి సౌమ్య అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా దుప్పిలవాడ పంచాయతీలోని కాట్రగెడ్డ, పిల్లిగడ్డ, గొందువీధి గ్రామాల్లో వైద్య బృందాలు పర్యటించి గిరిజనులకు పరీక్షలు చేశారు. ఎంఎల్‌హెచ్‌పీ వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఉపేంద్ర, సచివాలయ ఏఎన్ఎం అరుణకుమారి, విశ్వనందకుమారి, 104 సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన


ఊబలులో పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి: ఉపాధి హామీ పథకం నిధులు రూ.7.15లక్షలతో భూమి చదును పనులు చేపడుతున్నట్టు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఊబలు గ్రామంలో ఆయన గురువారం పర్యటించారు. అక్కడ జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. సుమారు 40 మంది పనుల్లో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సిబ్బందికి పలు సూచనలిచ్చారు.

స్క్వాడ్ తనిఖీలు

గూడెంకొత్తవీధి/సీలేరు: సీలేరులోని పది పరీక్షా కేంద్రాన్ని గురువారం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేశాయి. సీలేరు బాలుర గురుకుల పాఠశాలతో పాటు డీఏవీ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో జిల్లా పరిశీలకుల బృందం తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీల్లో బృందం సభ్యులు ఉదయ్‌కుమార్, సత్యనారాయణ,ప్రసన్నకుమార్, కృష్ణ తదితరులున్నారు.

భక్తులకు అన్నదానం


అన్నదాన కార్యక్రమంలో భక్తులు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని షిర్డీ సాయిబాబా వారి ఆలయంలో గురువారం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. నర్సీపట్నానికి చెందిన తారకేశ్వర్రావు విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. కాగా గురువారం బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు వేకువజామునుంచే బాబా దర్శనం కోసం బారులు తీరారు. భక్తి గీతాలు ఆలపించారు.

ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన రేపు

దేవీపట్నం: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దేవీపట్నం మండలంలో శనివారం పర్యటించనున్నారు. ఉదయం పది గంటలకు నుంచి సాయంత్రం వరకూ శరభవరం సచివాలయ పరిధిలో శరభవరం, వి.రామన్నపాలెం, దేవారం, గ్రామాల్లో నిర్వహించే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని ఎంపీపీ కుంజం మురళీ తెలిపారు. పార్టీ నాయకులు, అభిమానులు,కార్యకర్తలు , ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు.

మోదకొండమ్మ కొలువు ప్రారంభం


కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

మాడుగుల రూరల్: ఎం.కోడూరులో మోదకొండమ్మ అమ్మవారి కొలువు కార్యక్రమం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. గ్రామంలో నెల రోజుల అమ్మవారి పండగ నిర్వహణలో భాగంగా ఉత్సవ విగ్రహాన్ని, పాదాలను సతకం పట్టు వద్ద ఉంచి ప్రధాన పండగకు ఏర్పాట్లు చేస్తామని సర్పంచ్ సంజీవరావు తెలిపారు. పీఏసీఎస్ అధ్యక్షుడు రాజేష్, ఉప సర్పంచ్ రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


మహిళలకు పథకాలను వివరిస్తున్న నేత శెట్టి అప్పాలు


సావ్వ పంచాయతీ కేంద్రంలో కరపత్రాలు అందజేస్తున్న నాయకుడు,కన్వీనర్లు


పెద్దూరులోని స్టిక్కర్లను అతికిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, శెట్టి గంగాధరస్వామి, నేతలు


వనభసింగిలో బ్రోచర్లు అందిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, నేతలు


గూడలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న అరకు ఎమ్మెల్యే పాల్గుణ, నాయకులు


గ్రామస్తులకు పథకాలు వివరిస్తున్న ఎంపీపీ రత్నకుమారి, ఎస్టీ విభాగ జోనల్ ఇన్‌చార్జి విశ్వ

అరకులోయ రూరల్: జిల్లా వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తోంది. గ్రామాల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం స్టిక్కర్లను ఇంటికి అతికించారు. పలువురు మాట్లాడుతూ గిరిజన అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. అరకులోయ మండలంలోని మాడగడ పంచాయతీ బోడుగుడ గ్రామంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎంపీపీ ఉషారాణి, పార్టీ నాయకుడు శెట్టి అప్పాలు తదితరులు పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఎంపీపీ ఉషారాణి మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల కన్వీనర్ పట్టాసీ సంపత్‌కుమార్, మాజీ సర్పంచ్ అర్జున్, నాయకులు బాలరాజు, నర్సింగ్, రంజపల్లి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: డుంబ్రిగుడ మండలంలోని కొర్రాయి పంచాయతీలో గురువారం నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో నాయకులు సింహాచలం, తిరుపతి, వార్డు సభ్యులు, పంచాయతీ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని వనభసింగిలో గురువారం జరిగిన జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్, నేతలు జయదేవ్, జగన్నాథం, అర్జున్, మోహన్, చంటి, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని లక్కవరపేట గ్రామంలో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయినకుమారి, ఎంపీటీసీ సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు సచివాలయ కన్వీనర్ పోతురాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలోని పెద్దూరు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంఎంపీపీ శెట్టి నీలవేణి ఆధ్వర్యంలో జరిగింది. ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్ : మండలంలోని వంతాడపల్లి పంచాయతీ సప్పిపుట్టు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ సొనారి రత్నకుమారి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలను ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారిస్తామన్నారు. సర్పంచ్ రవణమ్మ, మాజీ ఎంపీపీ రమణమూర్తి, కన్వీనర్లు ఊర్వశిరాణి, ఎస్.దుర్గాలక్ష్మి, గోపాలకష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: బకులూరులో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, రాజేంద్రపాలెంలో వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, ఆడాకుల పంచాయతీ కించెలిలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటరమణ, యూ.చీడిపాలెంలో సర్పంచ్ దడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: ముసురుమిల్లి పంచాయతీ పరిధిలోని గిన్నెపల్లి గ్రామంలో సర్పంచ్ కోసు రమేష్‌బాబుదొర ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో నాయకులు శేఖర్, రాజన్నదొర, బాబి తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: శరభవరం సచివాలయ పరిధిలో ఉప్పయ్యపాలెం , శరభవరం గ్రామాలతో పాటు ఇందుకూరు, ఇందుకూరుపేట గ్రామాల్లో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. ఎంపీపీ కుంజం మురళీ, నాయకులు బాబ్జి, మురళీ, సత్యనారాయణ, కృష్ణబాబు, కన్నయ్య, శివరామకృష్ణ, పెద్దకాపు, మడిరాజు, బాపన్నదొర తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: వెంకటాయపాలెం పంచాయతీ పధిలో పాత వెంకటాయపాలెం, కూనవరంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ గుజ్జా విజయ, ఎంపీటీసీలు మడకం నాగరాణి, కొమ్మాని అనంతలక్ష్మి, కె.సునీత, యూత్ కన్వీనర్ పాపారావు, గుజ్జాబాబు, దివాకర్, మోహన్‌రావు, పూర్ణ, వీర్రాజు, శేఖర్, వీర్రాజు, మున్నాఫ్,రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: రేఖపల్లి పంచాయతీ పరిధి ఉమిడివరం గ్రామంలో సచివాలయ కన్వీనర్ మడకం కన్నారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జ్ సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, సచివాలయ కన్వీనర్ కాంతారావు, నాయకులు సత్తిబాబు, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ ఫలాలు


లకవరపేట పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ తదితరులు

హుకుంపేట: జగనన్న పాలనలో ప్రతీ ఇంటా పేదల పాలిట సంక్షేమ ఫలాల అందుతున్నాయని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గూడ పంచాయతీ కేంద్రంలో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. శివారు గ్రామాల్లో సైతం అభివృద్ధి జరుగుతున్నాయన్నారు. ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికించారు. జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, వైస్ ఎంపీపీ ప్రియాంక, వాణిజ్య విభాగ అధ్యక్షుడు శామ్యూల్, నాయకులు రవిప్రసాద్, కోటిబాబు, సాయి, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.


పాత వెంకటాయపాలెంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు


బకులూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నేత జల్లి బాబులు తదితరులు


ఉమ్మిడివరంలో గ్రామస్తులకు స్టిక్కర్లు అందజేస్తున్న నాయకులు


గిన్నెపల్లిలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు


శరభవరంలో పార్టీ నాయకులు , కార్యకర్తలు

సంతల్లో సమస్యలపై వినతి


కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రాజా రమేష్

అరకులోయ రూరల్: వారపు సంతల్లో మౌలిక పదుపాయాలు కల్పించాలని కోరుతూ గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసినట్టు అరకులోయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిల్లో రాజారమేష్‌బోష్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆరు మండలాల పరిధిలో ఉన్న వారపు సంతల్లో తాగునీరు, మార్కెటింగ్ సదుపాయం, సరకుల నిల్వకు గొడౌన్లు, వ్యాపార సముదాయాలు నిర్మించాలని విన్నవించామన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా వారపు సంతలో వాహనాల పార్కింగ్ స్థలం, మార్కెట్ కమిటీ శాశ్వత భవనం కోసం స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను కోరామన్నారు. సానుకులంగా స్పందించిన కలెక్టర్ సుమిత్‌కుమార్ త్వరలోనే సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారని తెలిపారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి జగన్న, డైరెక్టర్ సాగ్రు, కుంతుర్ల సర్పంచ్ చిన్నరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి


అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాలేజీ సిబ్బంది

అరకులోయ రూరల్: మండల కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భరత్‌కుమార్‌నాయక్ ఆధ్వర్యంలో భారత నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుడు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతో ప్రస్తుతం అన్ని వర్గాలు ప్రతిఫలాలు పొందుతున్నాయన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ చలపతిరావు, సిబ్బంది నానిబాబు, విజయలక్ష్మి, పద్మలత, పుష్పరాజు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా భూ రీసర్వే


శ్రీమన్నారాయణ, తహసీల్దార్

గంగవరం : జగనన్న సంపూర్ణ భూ హక్కు–భూరక్ష పథకం రీ సర్వే కార్యక్రమం మండలంలో 50శాతం పూర్తయినట్టు తహసీల్దార్ శ్రీమన్నారాయణ తెలిపారు. ఆయన గురువారం ‘సాక్షి’తో మాట్లాడారు. మండలంలో 59 గ్రామాలకు గాను ఇప్పటి వరకు 29 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేశామన్నారు. 17 గ్రామపంచాయతీల పరిధిలో 49,600 ఎకరాల భూమికి 22,500 ఎకరాల భూములు రీ సర్వే జరిగిందన్నారు. ఐదు రీ సర్వే బృందాలు తొమ్మిది రోవర్స్‌తో రీ సర్వేను పకడ్బందీగా నిరంతరం నిర్వహిస్తునమన్నారు. రీ సర్వే సంపూర్ణంగా పూర్తి చేసిన గ్రామాల్లో మోహనాపురం పంచాయతీ సీతారామపాడు, మర్రిపాలెం పంచాయతీ ఎల్లాపురం గిరిజన గ్రామాల్లో భూ యజమానులకు భూ హక్కు పత్రాలు ఇచ్చేందుకు పత్రాలు సిద్ధం చేశామన్నారు. 29 గ్రామాల్లో ప్రభుత్వ భూములను కూడా సర్వే చేయడం జరిగిందన్నారు. రీ సర్వేలో రైతులు ఎంతో సహకారం అందిస్తున్నారన్నారు. రీ సర్వే నిర్వహించే మిగిలిన గ్రామాల్లో రైతులు తమ భూములకు సంబంధించిన భూ రికార్డులు అందుబాటులో పెట్టుకోవాలన్నారు.డిప్యూటీ సర్వేయర్లు వీరప్పదొర, గోపాలకృష్ణ, రీ సర్వే డీటీ రాంబాబు నేతృత్వంలో గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు, రీ సర్వే ప్రక్రియలో చురుకుగా పాల్గొంటున్నారని తహసీల్దార్ శ్రీమన్నారాయణ తెలిపారు.

ఆర్వోఎఫ్ఆర్ పట్టాల పంపిణీ


రైతులకు పట్టాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ పాండురంగస్వామి, నేత మల్లికార్జున్,

ముంచంగిపుట్టు: దార్రెల పంచాయతీ కేంద్రంలో గురువారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా 99 మంది గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్, సర్పంచ్ పాండురంగస్వామి తదితరులు అందజేశారు. గిరిజనుల సమస్యలను తెలుసుకొని, తాగునీరు, సీసీ రోడ్లు కోసం సభలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పట్టాలను గిరిజన రైతులు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని, గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. రహదారులు, విద్య, వైద్యం, పింఛన్లు పెంపు అనేక రకాల సదుపాయాలు కల్పిస్తుందన్నారు. అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు అయ్యప్పస్వామికి పూజలు

మాడుగుల రూరల్: కె.జె.పురం శివాలయంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు శుక్రవారం నిర్వహించనున్నట్లు గౌరీ పరమేశ్వర భజన బృందం, అయ్యప్ప మాలాధారణ భక్తులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మాకవరపాలెం: స్థానిక శ్రీకన్య థియేటర్ వద్ద అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు నిర్వహించేందుకు భక్తులు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం రాత్రి ఇక్కడ నిర్వహించే ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొనాలని నిర్వాహకుడు సురేష్ కోరారు.

నేటి నుంచి భూరికార్డుల ప్రక్షాళన క్యాంపులు

గంగవరం : మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం నుంచి క్షేత్రస్థాయిలో భూమి రికార్డుల ప్రక్షాళన (ఎఫ్–పిఓ ఎల్ఆర్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తహసీల్దార్ ఎం.శ్రీమన్నారాయణ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 14న వేమనాపల్లి, ఓజుబంద, చీడిపాలెం గ్రామాల్లో , 15న పాతరామవరం, రాజుపేటలొద్ది, మర్రిపాలెంలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. భూ హక్కుదారుడు మృతి చెందితే వారి కుటుంబ వారసులకు భూములు మ్యూటేషన్ చేయడం, డీ–ఫారం పట్టాలు, అసైన్డ్ భూములకు సంబంధించి వారసులకు మ్యూటేషన్ చేసి భూ హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చనిపోయిన హక్కుదారుని మరణ ధ్రువపత్రం, ఆధార్. వారసత్వ ధ్రువపత్రాలు, పాస్ ఫోటోలతో వీఆర్వోలను సంప్రదించాలని సూచించారు.

నేడు అంబేడ్కర్ జయంతి

అడ్డతీగల: మండల కేంద్రంలోని జైభీమ్ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఉదయం 10 గంటలకు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని తెలిపారు.

మహిళలకు ముగ్గుల పోటీలు


ముగ్గులు పోటీల్లో మహిళలు

ఎస్.రాయవరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయింతిని పురస్కరించుకుని గోకులపాడులో మహిళలకు గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. శుక్రవారం గ్రామంలో అంబేడ్కర్ జయింతి ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.

నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

మాడుగుల: స్థానిక అగ్నిమాపక కేంద్రంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం కానున్నాయని అగ్నిమాపక శాఖాధికారి వి.రాజేశ్వరరావు తెలిపారు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. తొలి రోజు కార్యక్రమానికి ఎంపీపీ వేమవరపు రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు హాజరు కానున్నారన్నారు.

జీడి పిక్కలకు గిట్టుబాటు ధర కల్పించాలి

రంపచోడవరం: ఏజెన్సీలో గిరిజనులు పండించే జీడిమామిడి పిక్కలకు గిట్టుబాటు ధర కల్పించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కుంజా దూలయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన అందజేశారు. దళారీలు జీడిమామిడి పిక్కలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. దీంతో గిట్టుధర లభించడం లేదన్నారు. సీజన్ ప్రారంభంలో కేజీ పిక్కలు రూ.115 కొనుగోలు చేయగా ప్రస్తుతం దాని ధర రూ. 95 చేశారని తెలిపారు. జీడిపిక్కలు, అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. ఈ మేరకు విశాఖలో జీసీసీ ఎండీని కలిసి వినతిపత్రాన్ని అందజేశామన్నారు.

భారీ అన్నసమారాధన


గంగవరం రామాలయంలో మహాఅన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

గంగవరం: శ్రీరామ నవమి ఉత్సవాలు సందర్భంగా గురువారం స్థానిక రామాలయంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఐ చినబాబు, సిబ్బంది, స్థానిక జీడిపిక్కల వ్యాపారి పువ్వల చిన్నా బియ్యం, వంటనూనె సరకులు, వ్యాపారులు అప్పారావు, శ్రీను కాయగూరలు సరఫరా చేయగా స్థానికులు, భక్తులు విరాళాలు అందించినట్టు నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ కలుముల అక్కమ్మ, గ్రామ సంఘం అధ్యక్షురాలు కె.రమణమ్మ, రామాలయ కమిటీ సభ్యులు వెంకటరమణ, అనిల్‌కుమార్, చక్రి, అమీర్, దుర్గా ప్రసాద్, సాయివెంకట్ , సత్తిబాబు, గోవింద్, రమేష్, అర్చకులు వాడపల్లి శేషాచార్యులు తదితరులు పర్యవేక్షించారు. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి ప్రసాదాన్ని స్వీకరించినట్టు తెలిపారు.

విరగ్గాసిన అడ్డాకులు


భీసుపురం సమీపంలో అడ్డాకుల పాదు

అనంతగిరి: తొలకరి వర్షాలతో గిరిజనులు మేలు జరిగింది. మండలంలోని అనంతగిరి ఘాట్‌రోడ్డులోని అరకు–విశాఖ ప్రధాన రహదారికి ఆనుకుని, అడ్డాకులు విరగ్గాసాయి. దముకు, అనంతగిరి, భీసుపురం, సుంకరమెట్ట వరకు ప్రధాన రహదారి ఆనుకుని అడ్డాకులు పాదులు అల్లుకున్నాయి. అనుకూల సమయంలోని వర్షాలు పడడంతో ఈ ఏడాది అడ్డాకులు కాపు అధికంగా ఉంది. దీంతో గిరిజనులకు ఆశలకు చిగురించాయి. ఈ ఏడాది దిగుబడి బాగుంటుందని, గిరిజనులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వేసవిలోని అడ్డాకులు గిరిజనులకు అదనపు ఆదాయం ఉంటుంది. అడవులకు వెళ్లి, అడ్డాకులను సేకరించి, వారపు సంతలకు తెచ్చి విక్రయిస్తారు. గత మూడేళ్లుగా అంతంతమాత్రంగా దిగుబడి ఉండేదని, ఈ ఏడాది వర్షాలకు మేలు చేశాయి అంటూ గిరిజనులు రైతులు ఆనందపడుతున్నారు.

ఆకట్టుకున్న ఎడ్ల బళ్ల పోటీలు


అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

మాడుగుల రూరల్: వీరవల్లి అగ్రహారం శివారు ఎరుకువాడ మెట్ట పక్కన్న ఎరుకుమాంబ అమ్మవారి తీర్థం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో భజన కార్యక్రమం, అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయం సమీపంలో ఎడ్ల బళ్ల పందేలు నిర్వహించారు. ఇందులో విజేతగా లంకవానిపాలెం ఎడ్లబండి నిలిచింది. ప్రథమ బహుమతిగా రూ.12 వేలు, తర్వాత వరుస స్థానాల్లో నిలిచిన అర్జునగిరి రూ.10 వేలు, లక్కవరం రూ. 8 వేలు, ఎల్.బి.పట్నం రూ. 6 వేలు, చుక్కపల్లి రూ. 4 వేలు, కూండ్రం రూ. 2 వేలు దక్కించుకున్నాయి.